ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 10 ఆగస్టు, 2026 | పేజీలు :08

## ధర్మపురి ఎస్ఐగా సధాకర్ భాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ హెచ్ ఓ)గా నాగపురి సధాకర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2015 బ్యాచ్ కి చెందిన సధాకర్ జగిత్యాల జిల్లాలో జగిత్యాల టౌన్,జగిత్యాల రూరల్,మెట్పల్లి,కోరుట్ల తదితర పోలీస్ స్టేషన్ లలో ఎస్సైగా విధులు నిర్వహించారు.జగిత్యాల్ టౌన్ ఎస్సై గా పనిచేసిన ఆయన ఇటీవలే ధర్మపురి ఎస్సైగా బదిలీపై వచ్చారు.ఆదివారం తొలుత ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం పోలీస్ స్టేషన్లో సీఐ రాం నర్సింహారెడ్డి సమక్షంలో సధాకర్ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పి అశోక్ కుమార్,డిఎస్పి పురుషోత్తం రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి పట్టణంతోపాటు మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

# 24న రాష్ట్రవ్యాప్తంగా ఆటో బంద్

**ప్రజాపక్షం/పాలకుర్తి :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రూ.12 వేల ఆర్థిక సాయం అందజేయాలని కోరుతూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఆటో బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆటో జేఏసీ నాయకులు కోరారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఆటో యాజమానులు, డ్రైవర్లతో రామగుండం నియోజకవర్గ ఆటో జేఏసీ ఇన్‌ఛార్జి మడిపెద్ది రమేష్ అధ్యక్షతన నాయకులు సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని పార్టీల ఆటో యూనియన్లు ఏకమై హైదరాబాద్‌లో ఈనెల 24న ఆటో బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ తెలిపారు. రాష్ట్రంలోని ఏడున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లు ఐక్యంగా తమ గళాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.జబ్బార్, బానాల భాస్కర్, డి.బానేష్, బెక్కం శంకర్, రాజేష్, రవి, బి.కమలాకర్, కుమార్,చంద్రయ్య, దేవయ్య, డి.సంతోష్, ఎన్.ప్రభాకర్, డి.కుమార్, బి.నానిలు పాల్గొన్నారు.



## యువజన వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలి



మెయిన్‌లో

## నర్సారెడ్డిని కలిసిన సిపిఐ నేతలు


మెయిన్‌లో

## ఆదివాసీల హక్కులకు పోరాడాలి!

**ప్రజాపక్షం/అంతర్గాం :** అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ కమిటి పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేటలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర నాయకులు మెరుగు చంద్రయ్య అధ్యక్షతన ఆదివారం సదస్సు నిర్వహించారు. ప్రకృతి వనరులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలను, సంక్షేమ పథకాలను వర్తింపచేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ ఆరోపించారు. అభివృద్ధి పేరిటా ఆటవీ, ఖనిజ సంపదను, భూములను దోచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా అటవీ చట్టాలను మార్చిందని, ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నదని, దీనికి వ్యతిరేకంగా ఆదివాసి ప్రజలు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సదస్సులో నాయకులు పి.నంబయ్య, ఐ.రాజేషం, ఈ.నరేష్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు ఊరటి రమేష్, న్యూడెమోక్రసీ నాయకులు పైడిపల్లి రమేష్, మాలం తిరుపతి పాల్గొన్నారు.



# గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో మొక్కులు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవి ఆలయంతో పాటు గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ, తాతమ్మలకు మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పీఓపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు ఏశమేని గణేష్ ఆధ్వర్యంలో అమ్మవార్లకు ఓడి బియ్యం పోసి, యాటపిల్లలతో మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలపై గ్రామ దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు ఖాతా వినయ్ ఓడల రాకేష్,ప్రధాన కార్యదర్శి బిజన పల్లి మనోహర్, రైటర్ చౌదరి శివకుమార్, జనగాం రమేష్,క్యాషియర్ మాతంగి శ్రావణ్, సంపత్, ఎరుబోతుల రాజయ్య,మా రాజశేఖర్,బజరంగ్ తడాస్,పొన్నాల వినయ్, సుంచు రాజు,దొమ్మటి నర్స



గౌడ్,గడ్డం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామ పరిధిలోని ఎస్టీ కాలనీలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఆదివారం ఆదివాసి కులస్తుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కాలనీలో ఆదివాసి సంఘం నాయకులు,కులస్థులు కలిసి ఉమ్మడిగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. అనాదిగా అడవిని, భూమిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసుల హక్కుల రక్షణ కోసం తామంతా ఎల్లప్పుడూ ముందుండి పోరాడతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆదివాసుల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూనే, తమకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి కుల పెద్దలు పొలం గట్టయ్య,పోషాలు, బొమ్మిడి మల్లేష్, భీముని నగేష్, స్వామి, సుమన్, కరుణాకర్, బద్రి, రాజేందర్, తిరుపతి, రవితేజ,బొడ్డు గట్టయ్య, దేవేందర్, సతీష్, సాయికుమార్, కిరణ్‌తో పాటు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్:** ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం చివరి ఆదివారం స్థానిక ముత్యాల పోచమ్మ వాడ ఆధ్వర్యం లో ఘనం గా ముత్యాల పోచమ్మ బోనాలు నిర్వహించారు. ముందుగాబోనాలు ఎత్తుకొని ముత్యాల పోచమ్మ వాడలో డప్పు మేళాలతో మజీద్ మెయిన్ రోడ్ జండా మీదుగా ముత్యాల పోచమ్మ తల్లి గుడి వరకు వచ్చి ప్రత్యేక పూజలు చేసి పెద్దపల్లి పట్టణ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు పడి పాడి పంటలు బాగా పండాలని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముత్యాల పోచమ్మ వాడ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ప్రారంభించాలని వినతి

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటిహాల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభించాలని పెద్దపల్లి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్యను కోరినట్లు ఎస్సీ కమ్యూనిటి సభ్యులు తెలిపారు. ఆదివారం పెద్దపల్లిలో సమ్మయ్యను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కమ్యూనిటీహాల్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని కూడ ఘనంగా ఆవిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమ్మయ్యను కోరిన వారిలో ఎస్సీ కమ్యూనిటి అధ్యక్షులు కన్నం రాజ్, శంకర్, కిష్టయ్య, కొత్తపల్లి అంజయ్య, నర్సయ్యలు ఉన్నారు.

## కలెక్టరేట్ వద్ద దీక్షలు

**ప్రజాపక్షం/గంగాధర:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలనే డిమాండ్‌తో ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా జరిగే దీక్షలో భాగంగా అన్ని మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయాల ముందు, ఆగస్టు 24 నుంచి 26 వరకు కలెక్టరేట్ ల ముందు జరిగే దీక్షలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, సిఐటియు జగిత్యాల జిల్లా కార్యదర్శి కోనేటి చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని మేకల మార్కెట్ యార్డులో నిర్వహించిన గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం అలిశెట్టి రామానుజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు రూ.26 వేలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వమే నేరుగా బ్యాంక్ ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని, కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ




సదుపాయాం కల్పించాలని అన్నారు. ప్రమాధ భీమా 20 లక్షలు అందించాలని రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న దీక్షలను జిల్లాలోని అన్ని మండలాల్లోని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి ఎండి రవీందర్‌రావు, శంకర్, రుద్రారపు నాంపల్లి, లక్ష్మీనారాయణ, గంధసిరి సంపత్, కొత్తూరు మల్లయ్య, శ్రీకాంత్, మల్లయ్య, మేకల కమలాకర్, సుంకపాక హరీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల॥లక్ష్మ ణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామ స్మరణం కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఎంతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగారని ప్రపంచ దేశాలు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహానాయకుడు బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి వల్లే ఈనాడు అందరికీ రిజర్వేషన్ల రూపంలో సమాన హక్కులు దక్కాయని అన్నారు. నామస్మరణ కమిటీ సభ్యులు గంగాధర మధుసూదన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ఆశయాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ప్రతి ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగదేవిపల్లి సర్పంచ్ జలంధర్, న్యాయవాది చిర్ర దిలీప్, చెవుల మద్ది మల్లేష్, శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు సిరికొండ తిరుపతి, రాజలింగు,రాజయ్య,దసరాపు సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ నిధుల విడుదలపై సర్వత్రా హర్షం

**ప్రజాపక్షం/గంగాధర:** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా ఉన్న గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేయడం పట్ల చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా ఆనందోత్సహాలు వ్యక్తమవుతున్నాయి. చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు నాయకులు, కార్యకర్తలు, రైతులు పాలాభిషేకం చేశారు. గతంలో నారాయణపూర్ నిర్వాసితుల పరిహారం కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో రూ.23.50 కోట్లు మంజూరైన విషయం తెలిసిందే. తాజాగా రిజర్వాయర్ కట్ట మరమ్మత్తులు, గ్రావిటీ కాలువల పూర్తి, బండ్ పటిష్టం వంటి అభివృద్ధి పనుల కోసం మరో రూ.20 కోట్లు విడుదల చేయడంపై నియోజకవర్గం రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నారాయణపూర్ రిజర్వాయర్ అనేది కేవలం ఒక్క గ్రామానికి సంబంధించిన సమస్య కాదని స్పష్టం చేశారు. ఈ రిజర్వాయర్ పనులు పూర్తయితే చొప్పదండితోపాటు పరిసర ప్రాంతాల్లోని వందలాది గ్రామాలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. దశాబ్దాలుగా నలుగుతున్న ఈ సమస్యకు పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే సత్యంకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహేందర్, జవ్వాజి హరీశ్, గోగూరి నాగభూషన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు కోల రమేశ్, సురేందర్ రెడ్డి, బోయిని ఎల్లేశ్, బుచ్చయ్య, రోమాల రమేశ్, సాగి అజయ్ రావు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.



## మాల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర గ్రామ మాల సంఘం నూతన కమిటీని కుల సంఘం సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా తాళ్ల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా తాళ్ల శ్రీనివాస్, బొబ్బిలి కుమార్, తాళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల రమేశ్, కోశాధికారిగా తాళ్ల బాబు, ప్రచార కార్యదర్శిగా కొరవేని నవీన్, సాంస్కృతిక కార్యదర్శిగా పురుషోత్తం శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తాళ్ల స్వామి, తాళ్ల లక్ష్మ ణ్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ మాల సంఘం అభివృద్ధికి, కుల సంఘం సభ్యుల సంక్షేమానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. సంఘం సభ్యుల ఐక్యతను పెంపొందిస్తూ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. నూతన కమిటీ ఎన్నికపై సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## అర్ధరాత్రి కరెంట్ కోతలు తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు

**ప్రజాపక్షం/గన్నేరువరం :** మండల కేంద్రమైన గన్నేరువరం గ్రామంలో అర్ధరాత్రి వేళల్లో వరుసగా విధించే కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఏలాంటి ముందస్తు సమాచారం లేకుండా రాత్రి పూట విద్యుత్ నిలిపివేయడంతో తీవ్ర ఉక్కపోత, దోమల కాటుతో చిన్న పిల్లలు, వృద్ధులు రాత్రంతా జాగారం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిద్రపోయే సమయంలోనే గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అధికారులు స్పందించి రాత్రి వేళల్లో అప్రకటిత విద్యుత్ కోతలను తక్షణమే నిలిపివేసి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/రామడుగు :** మండల యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనుపురం పరశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రామడుగు మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పల్లె రాంరెడ్డి, సిరికొండ సాయితేజ, దిలీప్ కుమార్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు జవ్వాజి అజయ్, పూరేళ్ల రాహుల్, రాంప్రసాద్, హరిచరన్, శ్రీనివాస్, విజయ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లేశం యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కాసర్లగడ్డ లోని కాంగ్రెస్ పార్టీ జెండా చౌరస్తా వద్ద ఆదివారం ఈ వేడుకలు జరిగాయి.ముత్తారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని,కాంగ్రెస్ పార్టీ ఆశయాల సాధన కోసం యువజన కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. మండలంలో పార్టీ బలోపేతానికి యువత మరింత చురుగ్గా కదలాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ గౌడ్ తో పాటు వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,ముఖ్య నాయకులు, సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**ప్రజాపక్షం/రాయికల్:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గ్రామ నాయక్ పోడ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నిరటి శ్రీనివాస్ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ ఆదివాసి జాతుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు బిచ్చల ధనంజయ్, నాయకులు, ఉత్కం సాయ గౌడ్, సామల వేణు, రాజేందర్ గౌడ్,ఏలేటి జలంధర్ రెడ్డి, మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్, కనపర్తి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, నాయక పోడ్ సంఘ అధ్యక్షులు గోపి ప్రసాద్, చుంచు రాజేందర్, బొమ్మెన ముత్తన్న, సంఘ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆదివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు యువజన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల యూత్ అధ్యక్షుడు నల్లూరి సాగర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్,సొల్లు ముత్యం రెడ్డి, కోఆర్డినేటర్ కనక దినేష్,తలారి నవీన్,ఉదయ్ హరి, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రాయికల్:** రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు.గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంలో యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బలుసు సాయికుమార్, జగిత్యాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్నే భూమరెడ్డి,జగిత్యాల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్,కో ఆప్షన్ ఇర్ఫాన్, రాయికల్ పట్టణ యూత్ నాయకులు కాశవేణి రాజేష్,పడిగేల నరసింహ, కొత్తపెల్లి అరవింద్,ఇప్ప శ్రీకాంత్ ,కటకం సాయి,నివాస్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొడిమ్యాలః** కొడిమ్యాల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజయ్ గౌడ్ మాట్లాడుతూ యువత హక్కుల కోసం,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయడానికి పోరాడుతోందని అన్నారు. .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి,సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి,మండల అధ్యక్షుడు కడారి మల్లేశం, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు చిలువేరి నారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోల్కొండ రాజు,నాయకులు చిర్ర చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో అలరించిన సాధనశూరుల విన్యాసాలు

### ఆకట్టుకున్న ప్రాచీన జానపద ఇంద్రజాల ప్రదర్శనలు



**ప్రజాపక్షం/గొల్లపల్లిః** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో సాధన శూరుల ప్రదర్శన ప్రజలను విశేషంగా అలరించింది. ప్రాచీన కాలం నుండి పద్మశాలి సమాజాన్ని కళను కాపాడుకుంటూ వస్తున్న సాధనాసురుల కళాకారులు నిర్వహించిన విన్యాసాలు ప్రేక్షకులను ఆశ్చర్యచకితులను చేశాయి.ఈ సందర్భంగా కళాకారులు విచిత్రమైన ఉత్కంఠభరిత గారడీ, ఇంద్రజాల ప్రదర్శనలతో గ్రామస్థులను మంత్రముగ్ధులను చేశారు.రంగురంగుల దుస్తులు, జోకర్ వేషధారణ, తలపై అగ్నిపాత్రలు వెలిగించడం, కనికట్టు విద్యలు మరియు విభిన్న రకాల ప్రాచీన ప్రదర్శనలతో అలరించారు.అలాగే చొప్పబెండ్ల పల్లకిపై నీటిలో పసుపు తెల్లని పొడి కలిపి ముద్దలుగా తీయడం, వాటిని మళ్లీ పొడిగా తీయడం ఒక గుంజకు తాళ్లతో కట్టిన మరొక గుంజకు చేరడం, ట్యూబ్ లైట్ ను ముక్కలుగా చేసి వాటిని కరకర నమలడం,ఒక పందిరిలో మనిషిని కూర్చోబెట్టి మాయం చేసి ఎదురుగా ఉన్న బిల్డింగ్ పైకి అదే మనిషినీ వారి మాయజాలంతో అక్కడికి వచ్చేటట్టు చేశారు.ఇవి కాక మరెన్నో విన్యాసాలు చేసి ప్రజలను అలరించారు.

అంతరించిపోతున్న కళలకు ప్రోత్సాహం అవసరం
**పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అంకం భూమయ్య**

తరతరాలుగా వస్తున్న ఈ అరుదైన జానపద కళారూపాలు నేటి ఆధునిక కాలంలో అంతరించిపోయే దశకు చేరుకున్నాయని ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ద్వారా ప్రోత్సాహం అందించి ఇలాంటి కళాకారులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అంకం భూమయ్య,ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి (బట్టల దుకాణం), ఉపాధ్యక్షులు హన్మాండ్లు ,సహాయ కార్యదర్శి చౌటపల్లి రఘునందన్, కోశాధికారి అంకం లక్ష్మీ నారాయణ,పద్మశాలి సేవా సంఘం సభ్యులు, ప్రజలు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా సర్పంచ్ బండ శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/కొడిమ్యాల:** అనారోగ్యంతో మృతి చెందిన లాలు కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయంకొడిమ్యాల మండలంలోని గౌరాపూర్ గ్రామానికి చెందిన లాలు అనారోగ్య కారణాలతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బండ శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తూ తన వంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న సర్పంచ్‌ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఏదెల్లి చిరంజీవి,బండ వెంకటరెడ్డి, వేముల శ్రీనివాస్,కాసాని గంగయ్య,ఏదెల్లి రాములు, బాలు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో-వీడియో గ్రాఫర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** గొల్లపల్లి మండల ఫోటో వీడియో అండ్ మిక్సింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా సజ్జనపు జనార్ధన్ ఎన్నికయ్యారు . ఆదివారం స్థానిక మున్నూరు కాపు సంఘం భవనంలో లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఫోటో వీడియో అండ్ మిక్సింగ్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికలు జగిత్యాల జిల్లా ఫోటో వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడ్డన్ల శ్రీనివాస్ ,స్టేట్ జాయింట్ సెక్రెటరీ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా సజ్జనపు జనార్ధన్ ,ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి సంతోష్ గౌడ్ గెలుపొందారు . ఉపాధ్యక్షులుగా మనోజ్ కుమార్, క్యాషియర్ నీలం శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ ఖాజామియా, ముఖ్య సలహాదారునిగా బోడిగే గంగాధర్ ,గౌరవ అధ్యక్షులుగా తూర్పాటి రవి లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా నూతన పదాధికారులను సంఘ సభ్యులు ఘనంగా అభినందిస్తూ వారి నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.వృత్తి పరమైన సమస్యల పరిష్కారం, సభ్యుల సంక్షేమం, ఐక్యత, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సమిష్టిగా ముందుకు సాగాలని నిర్ణయించారు.ఎన్నికల అధికారులు బోడిగే గంగాధర్ ,నీలం శ్రీనివాస్ లు వ్యవహరించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సజ్జనపు జనార్ధన్ మాట్లాడుతూ ...తమ గెలుపుకు సహకరించిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సభ్యులకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు .యూనియన్ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ ఫోటోగ్రాఫర్లకు అన్ని విధాలుగా మేలు చేసే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు .మండలంలోని ఫోటో–వీడియో గ్రాఫర్లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సభ్యుల వృత్తి అభివృద్ధి, సంక్షేమం, పరస్పర సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు వృత్తికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నికైన పదాధికారులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం మరింత అభివృద్ధి చెందుతూ సభ్యులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల జాతర



**ప్రజాపక్షం/జగిత్యాలః** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గంజి రోడ్ వంజరి సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఇంటికో బోనం నెత్తినెత్తుకొని భారీ ఊరేగింపు నిర్వహించారు.అనంతరం అచ్చుబండ పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప 48వ వార్డు కౌన్సిలర్ కొండ లక్ష్మణ్ అరుణ,తదితరులు ఉన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు గ్రామంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంపతి శంకరమ్మ ఆశలు, ఉప సర్పంచ్ ప్రణయ్, సంఘ జిల్లా అధ్యక్షుడు సంజీవ్,ఐక్యవేదిక అధ్యక్షుడు జనార్ధన్, ఆదివాసి నాయకులు నరసయ్య, భూమేష్, రాజు, శంకర్, రాకేష్, రమేష్, ప్రదీప్, నరేందర్, రాజనర్సు, తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య కార్యవర్గ ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/రాయికల్:** రాయికల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా గంప ఆనందం,ప్రధాన కార్యదర్శి గా చింత అశోక్,కోశాధికారిగా అనంతుల సంపత్ ,చంద జనార్ధన్,కల్చరల్ సెక్రెటరీ బోలుసాని ఆంజనేయులు, మరియు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు మైలార పులింబాద్రి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్త సురేష్, జగిత్యాల జిల్లా మాజీ అధ్యక్షులు పుల్లూరీ సత్యనారాయణ,మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ , మాజీ చైర్మన్ మోర హన్మండ్లు ,మాజీ ఏఎంసీ చైర్మన్ గన్నే రాజిరెడ్డి ,మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ఎలగందుల వీరేశం , ఎలగందుల సత్యనారాయణ,కూరగాయల రవికుమార్ ,పిప్పరి జగన్మోహన్,చింత శివకుమార్,లింగ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్:** పార్టీ బలోపేతానికి ప్రతి బిజెపి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ మెరకు ఆదివారం వేంపల్లి గ్రామంలో సమావేశాన్ని కార్యకర్తలతో నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా నలిమేల ప్రసాద్,ఉపాధ్యక్షుడిగా గుగ్లవత్ మహేష్, లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.తమ ఎన్నికల సహకరించిన బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గుడ్లత్ గూగ్లవత్ రాజేందర్ లకు అధ్యక్ష ,ఉపాధ్యక్షులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి దివాకర్ రెడ్డి, వేముల నరేష్,రాజేందర్,రాజు,రాజేశం, పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్‌లు అందించాలి



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు గత రెండేళ్లుగా పెండింగ్‌లోని యూనిఫామ్‌లను వెంటనే అందించాలని మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు సున్నపు ఓంకార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం యూనిఫామ్‌లు అందించాలని ఆదేశించినప్పటికీ అధికారులు నిర్ల క్ష్యం వహించడం సరికాదన్నారు. ఎండ, వ ర్షాలను లెక్క చేయకుండా పట్టణ పారిశుధ్యాన్ని కాపాడుతున్న కార్మికులకు యూనిఫామ్‌లు, రక్షణ సామాగ్రి, భద్రతా పరికరాలను సకాలంలో అందించాలని కోరారు. వర్షాకాలంలో పారిశుధ్య పనులు మరింత సవాలుగా మారుతున్నందున కార్మికుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గతంలో రేయిన్ జాకెట్లు పంపిణీ చేసినట్లే పెండింగ్‌లోని యూనిఫామ్ బట్టలను కూడా వెంటనే అందించాలని కార్మికులు కోరుతున్నారు. సమస్యను పరిష్కరించకపోతే మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో తదుపరి కార్యాచరణ చేపడుతామని ఓంకార్ తెలిపారు.

## యువత కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక

### ఎంఎల్‌సి దండే విఠల్

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** యువత కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని తెలంగాణ శాసనమండలి సభ్యులు (ఎంఎల్‌సి) దండే విఠల్ పిలుపునిచ్చారు. కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని ఎంఎల్‌సి నివాసం వద్ద యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్స వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఎంఎల్‌సి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని కోరారు. యువతలోని శక్తి, ఆలోచనలు, నాయకత్వ లక్షణాలను ప్రజాసేవ వైపు మళ్లిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చునర్కర్ మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు యూసఫ్ ఖాన్, బుర్స వెంకటేష్, వివిధ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని బెల్లంపల్లి 24వ వార్డు కౌన్సిలర్ దామెర విజయ–శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆషాఢ మాస బోనాల సందర్భంగా బెల్లంపల్లి అంబేద్కర్ రడగంబాలబస్తి 24వ వార్డులోని నల్ల పోచమ్మ తల్లి దేవాలయం, మహంకాళి ఆలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో బస్తీ మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గెల్లి రాజలింగు, వివిధ వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రకృతికి నిజమైన రక్షకులు ఆదివాసీలు

### జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రపంచ ఆదివాసి జిల్లా నాయక్‌పోడ్ జిల్లా అధ్యక్షులు గాండ్లా రాంచందర్ జిల్లాలోని ప్రతి ఆదివాసి నాయకపోడ్ సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. అడవితో అనుబంధం, ప్రకృతితో సహజీవనం, జల్‌జంగల్‌జమీన్‌ను కాపాడుతూ తమ సంస్కృతి, సాంప్రదాయాలను తరతరాలుగా కొనసాగిస్తున్న ఆదివాసీలు ప్రకృతికి నిజమైన రక్షకులన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల జనాభా సుమారు 6.50 లక్షలున్నప్పటికీ, ప్రభుత్వం కేవలం 16000 మంది మాత్రమే ఉన్నట్లు చూపించటం చాలా బాధాకరమైన విషయమన్నారు. ఆదివాసీల వాస్తవ జనాభాను ప్రభుత్వం గుర్తించి జనాభా ప్రాతిపదికన వారికి అందాల్సిన విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, ఇతర హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆదివాసీ నాయక్ పోడ్ విద్యార్థులు ఉన్నత విద్య కోసం కౌన్సిలింగ్‌కు వెళ్లినప్పుడు, అక్కడి అధికారులు విద్యార్థులకు రకరకాల ప్రశ్నలు అడుగుతూ హోల్డింగ్‌లో ఉంచి ఎంక్వైయిరి పేరుతో కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేయటం సరికాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులపై ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారిని ఆ పదవుల నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు గాండ్ల రాంచందర్ తెలిపారు. ఈ సమస్యలపై త్వరలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్, ట్రైబల్ వెల్ఫేర్ కమీషనర్‌ను కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు వెల్లడించారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రతి జిల్లాలో సుమారు 30 వేల మంది ఆదివాసీలతో కలెక్టర్ కార్యాలయాల ముట్టడి ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బండారు భోజన్న, మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, పవన్‌కుమార్, దుర్గామల్లేష్, గంట గంగాధర్, సాయన్న, విజయ్‌కుమార్, అంజయ్య, నరేందర్ పాల్గొన్నారు.

## ఆదివాసీల జీవన విధానాన్ని కాపాడాలి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల పరిధిలోని జానకంపేట్ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. జిల్లా ఆదివాసి నాయక్‌పోడ్ సంఘం ఇచ్చిన పిలుపు మేరకు గ్రామంలోని నాయక్‌పోడ్ కులస్థులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆదివాసీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆదివాసీల స్వయం పాలన, హక్కులు, జల్ జంగల్ జమీన్ సాధన కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన ఆదివాసీ అమరవీరులకు, పోరాట యోధులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ప్రత్యేక భాష, జీవన విధానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉందన్నారు. మారుతున్న కాలంతో పాటు ఆదివాసీల హక్కులను కాలరాసేందుకు జరుగుతున్న యత్నాలను తిప్పికొట్టేందుకు, చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజమంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ చదువుతో పాటు పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఆదివాసీ నాయక్‌పోడ్ నాయకులు మెట్టు రాజు, మెట్టు దిగంబర్, మెట్టు సాయిలు, ఎల్మల మురళి, ఏనుగు లక్ష్మణ్, తుమ్మల సుమన్, సతీష్, లక్ష్మణ్‌లతో పాటు స్థానిక గిరిజన పెద్దలు, కులస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంస్కృతినీ భావితరాలకు అందించాలి

### రాష్ట్ర గిరిజన సహకార కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి



**ప్రజాపక్షం / దండేపల్లి :** ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర గిరిజన సహకార కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. ఆదివాసీ సంస్కృతిలో అంతర్లీనంగా ఉన్న ప్రకృతి పరిరక్షణ, సామాజిక ఐక్యత, సంప్రదాయ జీవన విధానాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో ఆదివారం జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోట్నాక తిరుపతి ఆధ్వర్యంలో గిరిజనులతో కలిసి ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు వారి ప్రత్యేక గుర్తింపుకు ప్రతీకలన్నారు. ఆధునిక జీవన విధానాల ప్రభావంతో సంప్రదాయాలు, ఆచారాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడకుండా యువత వాటిని తెలుసుకుని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఆదివాసీ భాష, కళలు, పండుగలు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానాలను పరిరక్షించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ సంస్కృతి పట్ల యువతలో అవగాహన పెంచడంతోపాటు, పెద్దలు తమకు తెలిసిన సంప్రదాయాలను భావితరాలకు వివరించాలని కోరారు. ఆదివాసీల హక్కులు, సంక్షేమం, అభివృద్ధితో పాటు వారి సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం కూడా ముఖ్యమన్నారు.

## ఆదివాసీ హక్కులు, సంస్కృతిని పరిరక్షించాలి

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా కార్యదర్శి బి. అదితి పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సిర్పూర్ (టి) మండలం చిలపెల్లి గ్రామంలో ఆదివాసీలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆదివాసీలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీలు సంప్రదాయ దుస్తులు ధరించి, వాయిద్యాల నడుమ నృత్యాలు, ఆటపాటలతో సందడి చేశారు. ఆదివాసీల ఐక్యతను చాటుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి భ్రమయ్య, ఆదివాసీ పెద్దలు, మహిళలు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**ప్రజాపక్షం/మావల:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొమురం భీం, రాంజీ గోండుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించారు. అనంతరం ఆదివాసులతో కలిసి కలెక్టర్, ఎస్పీ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, గిరిజన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





**నేరడిగొండ:** నేరడిగొండ కొమురం భీమ్ భవన్‌లో లక్కంపూర్ రాయిసెంటర్ సార్మేడి ఆత్రం గంగారాం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లక్కంపూర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆదివాసీ యువత ఉన్నత విద్యను అభ్యసించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. సంప్రదాయ వేషధారణలో అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్క మధుకర్, రాజు నాయక్, హెచ్‌డబ్ల్యూఓ శ్రీవేణి, విద్యార్థులు, పటేళ్లు తదితరులు పాల్గొన్నారు.



**తలమడుగు:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తలమడుగు మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసీ జెండాను ఆవిష్కరించి కొమురం భీం, అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు నివాళులర్పించారు. నాయకుడు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఆదివాసీల భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. గిరిజనుల ఆద్యోగాలు, హక్కుల రక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు జంగాల పోచన్న, రాయ్‌సిడం సంజీవ్, పెందోర్ రాజు, గంగన్న పాల్గొన్నారు.

## దామోదర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి నగేష్

**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండలం బరంపూర్‌కు చెందిన మాజీ డీసీసీబీ చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు కేదారేశ్వర రెడ్డిల మాతృమూర్తి వెంకటమ్మ ఇటీవల మరణించారు. ఆదివారం వారి నివాసానికి వెళ్లిన ఆదిలాబాద్ ఎంపి గోడం నగేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో భజపా నాయకులు గంగాధర్ రాజు, చంద్రకాంత్, జివి రమణ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో కంకాలమ్మ బోనాల ఉత్సవాలు



ప్రజాపక్షం / కౌటాల : కౌటాల మండల కేంద్రంలో బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో గుట్టపై వెలసిన స్వయంభూ కంకాలమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఉత్సవాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ పరిసరాలు అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# లోకేశ్వరంలో ఎల్ నీనోపై ప్రత్యేక గ్రామసభ



ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'ఎల్ నీనో' మరియు వర్షాభావ పరిస్థితులపై రైతులకు ప్రత్యేక అవగాహన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు నీటి యాజమాన్య పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు బిందు సేద్యాన్ని (డ్రిప్ ఇరిగేషన్) రైతులు పాటించాలని సూచించారు.రాబోయే రోజుల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ కపిల్ తెలిపారు.పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్,గ్రామస్థులు,రైతులు పాల్గొన్నారు.

# శాకాంబరీ దేవిగా మహా పోచమ్మ

ప్రజాపక్షం/సారంగాపూర్ : శ్రీ అడెల్లి మహా పోచమ్మ ఆదివారం భక్తులకు శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు. ఆషాఢ మాసం చివరి ఆదివారం కావడంతో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో మృత్యుంజయ శర్మ,సహాయకులు సాయన్న, లక్ష్మణులు అమ్మవారికి కూరగాయలు, వివిధ రకాల పండ్లు ఫలాలతో ఆకర్షణగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాస చివరి వారం కావడంతో భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో పోటెత్తి వేకువ జాము నుండి ధూప దీప నైవేద్యాలు సమర్పించి తమ ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ మహా పోచమ్మకు తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారు శాకంబరీ దేవిగా దర్శనమివ్వడంతో భక్తులు పులకించిపోయారు.



# ఆదివాసీల హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి



ప్రజాపక్షం / పెంచికలపేట్ : ఆదివాసీల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదివాసీ నాయకులు కోరారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెంచికలపేట్ మండల కేంద్రంతో పాటు పోతపల్లి, జిల్లేడ, మురళిగూడ, కమ్మర్గాం, కొండెపల్లి గ్రామాల్లో ఆదివారం కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తరతరాలుగా అడవులు, ప్రకృతి వనరులను సంరక్షిస్తూ జీవిస్తున్న ఆదివాసీలకు వారి హక్కులు పూర్తిస్థాయిలో దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ అనిల్ కుమార్, పోతేపల్లి సర్పంచ్ దుర్గం పోషన్న, కమ్మర్ గాం సర్పంచ్ పోర్తెటి వెంకటేష్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి సోయం చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు తలండి మధుకర్, మండల అధ్యక్షుడు ఆలం సాకారం, జిల్లా ప్రధాన కార్యదర్శి సిడెం అశోక్, రాయి సెంటర్ సార్మేడి ప్రభాకర్, మండల అధ్యక్షుడు మల్లేష్, మాజీ సర్పంచ్ భుజంగరావు, శ్రీనివాస్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ వ్యాపారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం / మందమర్రి : ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున సమిష్టిగా కృషి చేయాలని మందమర్రి ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ వ్యాపారుల సంఘం తీర్మానించింది. మందమర్రి మార్కెట్‌లోని సింగరేణి ప్రొఫెషనల్ గ్రౌండ్‌లో పాత బస్టాండ్, మార్కెట్, సోమగూడెం ప్రాంతాలకు చెందిన ఎలక్ట్రికల్, ప్లంబింగ్, శానిటేషన్, హార్డ్‌వేర్, పెయింట్స్ వ్యాపారుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ పర్యవేక్షణలో వ్యాపారుల ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా కోడిత్యాల రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా నేరెడికొమ్ముల సంతోష్, కోశాధికారిగా బెరి రవీందర్, ఉపాధ్యక్షుడిగా పాలకుర్తి నరేష్, సహాయ కార్యదర్శిగా సామల వెంకటేష్ ఎంపికయ్యారు.మిగిలిన వ్యాపారులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. వ్యాపారుల ఐక్యతను బలోపేతం చేస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా



ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ : ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. మంచిర్యాల ఆటో ఐక్యకార్యాచరణ సమితి (ఐకాస) ఆధ్వర్యంలో ఆదివారం ఆటో డ్రైవర్ల వివిధ సమస్యలపై 17 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఎల్ఎకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఆటో కార్మికులు చేపట్టిన దశలవారీ ఉద్యమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సమస్యల పరిష్కారానికి అధికారులకు సూచిస్తానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. కాగా, తమ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంఎల్ఎకు, తమను వెంటబెట్టుకుని వెళ్లిన ఐకాస అధ్యక్షుడు తూముల నరేష్‌కు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఐకాస సభ్యులు పొట్ట మధుకర్, చెల్ల విక్రమ్, సుద్దాల రాజకుమార్, కట్టా రామ్ కుమార్, తగరం శ్రీనివాస్, మహమ్మద్ హబీబ్ పాల్గొన్నారు.

# ఘనంగా గాంధారి మైసమ్మ బోనాల జాతర

ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ : గాంధారి మైసమ్మ బోనాల జాతర రామకృష్ణాపూర్ బొక్కలగుట్ట జాతీయ రహదారి పక్కన ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు ఎత్తుకుని, మేళతాళాలు, డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సంధ్యారాణి స్వయంగా బోనం ఎత్తుకుని పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, పారిశుధ్యం తదితర ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# ఆదివాసీ సంస్కృతిని భావితరాలకు అందించాలి

పవర్ గూడ సర్పంచ్ తొడసం రాజేందర్

ప్రజాపక్షం / జైనూర్ : ఆదివాసీల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జైనూర్ మండలం పవర్ గూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ తొడసం రాజేందర్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పవర్ గూడ గ్రామంలో ఆదివాసీ జెండాను ఆయన గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆదివాసీ సమాజం ఐక్యతతో ముందుకు సాగుతూ విద్య, వైద్యం, ఉపాధి, అభివృద్ధి రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆదివాసీ సమాజ సంక్షేమానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. గ్రామ పటేల్, దేవరి, సార్మేడి, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : కాగజ్ నగర్ పట్టణంలోని ఈఎస్ఐ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ కొత్తపల్లి అనిత, డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరిపై అమ్మవారి కటాక్షం ఉండాలని, ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. పట్టణం సుఖసంతోషాలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. బోనాల మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో సందడిగా మారింది.

# బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : బట్టుపల్లి గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా, డివైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపుల వల్ల యువత మద్యానికి బానిసవుతోందని, కుటుంబాల్లో కలహాలు పెరిగి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు బెల్ట్ షాపులను నివారించాలని కోరారు. స్పందించిన గ్రామ సర్పంచ్ దప్పు చాటింపు వేయించి బెల్ట్ షాపులు బంద్ చేయిస్తామని, గ్రామసభలో బెల్ట్ షాపుల నిర్మూలనపై తీర్మానం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా, డీవైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మహిళల జట్టుకు సిల్వర్ మెడల్

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ టౌన్ : 72వ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహిళల జట్టు రజత పతకం (సిల్వర్ మెడల్) సాధించినట్లు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్ తిరుపతి తెలిపారు. వనపర్తి జిల్లాలో ఈనెల 7 నుండి 9 వరకు నిర్వహించిన టోర్నమెంట్‌లో ఆదిలాబాద్ మహిళల జట్టు రంగారెడ్డి జట్టుపై హోరాహోరీగా పోరాడి ద్వితీయ స్థానంలో నిలిచి పతకాన్ని కైవసం చేసుకుంది. సెమీఫైనల్‌లో పురుషుల జట్టు హైదరాబాద్ జట్టుతో పోటీపడి ఓటమి చెంది 4వ స్థానంలో నిలిచింది. పతకం సాధించిన క్రీడాకారులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ వర్కింగ్ అధ్యక్షుడు ఆర్ నారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, ఈసీ సభ్యులు ఆర్ రామకృష్ణ రెడ్డి, కుమ్మరి మల్లేష్, జె శ్రీధర్, కే నరేష్ అభినందించారు.



# ప్రజాభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే దొరకడం అదృష్టం

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** ప్రజాభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే దొరకడం యువత అదృష్టమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. ఆదివారం నగరంలోని శ్రీరామగార్డెన్‌లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ రాజకీయాలతో పాటు ప్రజల అభివృద్ధికి పాటుపడేవారు చాలా అరుదుగా ఉంటారన్నారు. ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ ఇందూరు భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. ఇందూరు యువతలో ఎంతో ప్రతిభ దాగి ఉందని, వారి ప్రతిభకు అవకాశం కల్పించడం కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగం కల్పించడం అంటే కేవలం ఒక వ్యక్తికి ఉద్యోగం ఇవ్వడం కాదని ఒక కుటుంబానికి భరోసా ఇవ్వడమన్నారు. యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్, ఇతర నగరాలకు వెళ్లాల్సిన పరిస్తితి తగ్గాలన్నారు. నిజామాబాద్‌లో అవకాశాలు పెరగాలని, అదే తన లక్ష్యమన్నారు. నిజామాబాద్‌ను ఐటి హబ్‌గా మార్చడమే తన లక్ష్యమన్నారు. జాబ్ మేళాకు సుమారు రెండున్నర వేలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు. అనంతరం ఆయా కంపెనీల్లో ఎంపికైన అభ్యర్థులకు ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, బిజెపి కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మి నారాయణ, బెల్లాల్ శశాంక్, మఠం పవన్, శ్రవణ్, పసునూరి రాము, ప్రసూన శ్రీనివాస్, ఎర్రం సుధీర్, జగదీష్ కులకర్ణి, బంటు రాము, బంటు ప్రీతి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ గ్రామాల్లో విడతల వారీగా మౌలిక వసతులు

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండల కేంద్రం లోని కొమురం బీమ్ విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలం లోని భగత్ సింగ్ చౌక్ నుండి ఆదివాసీ సాంస్కృతి సంప్రదాయాలతో డోలు వాయిద్యాలతో ప్రధాన విధులగుండా బారి ర్యాలీ తో తరలివచ్చి కొముురం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసీ జండా ఆవిష్కరించి బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈకార్యమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ మాట్లాడుతు ఆదివాసీ గ్రామాలకు విడతల వారిగా మౌలిక వసతులు కల్పిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.బోథ్ మండలం లో ఆదివాసీ భవనం నిర్మించుటకు నిధులు మంజూరు చేస్తానాని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్మేడి లు ఆడేం భీంరావ్ గంగారాం బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ ఉద్యోగ సంఘం నాయకులు తొడసం భూమన్న న్యాయవాది పంద్రం శంకర్,కరత్వాడ సర్పంచ్ దుర్వ విశ్వశ్వర్ ,పట్నాపూర్



సర్పంచ్ పంద్రం సుగుణ,సర్పంచ్ లు పెందోర్ పృథ్వీ, మాడవి దేవురావు, పిప్పల్దారి మెస్రం అనసూయ, కిస్టు ఆత్రం కేశవ్, కుంరం లక్ష్మి న్,మాజీ జడ్పీటీసీ సంధ్యా రాణి ,మాజీ ఎంపీటీసీ రామేల్లి భోజన్న, కుర్మే రాజన్న ,కనక అమృత్ రావు ,మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి ,పసుల చంటి మరియు వివిధ గ్రామాల పటేల్లు దేవరీలు ,మహిళలు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ బాటలో నడవాలి

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని కొముురం భీమ్ చౌరస్తా వద్ద ఉన్న విగ్రహానికి ఆదివాసీ సంఘ నాయకులు, ప్రజలు పూలమాల్లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జల్‌జంగల్‌జమీన్ నినాదాలతో పరిసరాలు మారుమోగాయి.ఈ సందర్భంగా నా యకపోడ్ సంఘ అధ్యక్షుడు బండారి సాయన్న మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన వీరుడు కొమరం భీమ్ అని, ఆయన చూపిన బాటలోనే అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఆదివాసీల సంక్షేమానికి మరిన్ని పథకాలు అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయ



కులు అలోళ్ల మురళి,మెట్టు నరేష్,గోనెటి భోజన్న, రాందాస్, బండారి గంగాధర్,దాసు,సాయి తేజ,సాకి లక్ష్మ ణ్,గోనెటి జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

# నేటి జైల్‌బరోను విజయవంతం చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** మన హక్కులు మన పోరాటంతోనే సాధ్యం అన్న నినాదంతో కేంద్ర ప్రభుత్వ గ్రామీణ పేదలు, రైతు, కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై క్విట్ ఇండియా స్ఫూర్తితో నేటి జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ అన్నారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ప్రధాన డిమాండ్ల సాదనకై నేటి జైల్ భరో కార్యక్రమంలో గ్రామీణ పేదలు, కార్మిక, కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ప్రధాన డిమాండ్లు... విబి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, పాత మహాత్మాగాంధీ రోజ్‌గార్ పనికి ఆహార పథకాన్ని అమలు చేయాలన్నారు. పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలని, రోజు కూలి రూ. 600 ఇవ్వాలని, అంత్యోదయ కార్డుల రేషన్ తగ్గింపు వెనక్కి తీసుకోవాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు జీవో సవరించాలని, లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలన్నారు. తదితర డిమాండ్ల సాధనకై పెద్ద సంఖ్యలో హాజరై జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థులు పెద్ద కలలు కనాలి... లక్ష్య సాధనకు కష్టపడాలి

## పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** విద్యార్థులు జీవితంలో విజయం సాధించాలంటే లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే వరకు నిరంతరం కష్టపడాలని నిజామాబాద్ పోలీస్ కమిసనర్ పి. సాయి చైతన్య అన్నారు. ఆదివారం నగరంలోని అమ్మవెంచర్‌లోగల ఎస్ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పాల్గొన్నారు. చదువుల్లో ప్రతిభ కనబరిచిన 130 మంది విద్యార్థులను గుర్తించి, ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున మొత్తం రూ. 13 లక్షల విలువైన స్కాలర్‌సిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిదులు విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, ఉన్నత స్తాయికి ఎదగాలనే ఆశయంతో స్కాలర్‌షిప్‌లు అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, మరింత కష్టపడి చదివేందుకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. విద్యా



ర్థులు డ్రీమ్ బిగ్ అనే సూత్రంతో పెద్ద లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, ఆ లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, మంచి వ్యక్తిత్వం, నైతిక విలువలు ఎంతో అవసరమని సూచించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులపై మొబైల్ ఫోన్ల ప్రభావం ఎక్కువగా ఉందని, మొబైల్ ఫోన్‌కు బానిస కావద్దన్నారు. మొబైల్ ఫోన్‌ను అవసరమైన సమాచారం, విద్యాభ్యాసం కోసం మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని, సమయాన్ని వృధా చేసే విధంగా సోషల్ మీడియా తదితరాలకు అలవాటు పడకూడదని హితవు పలికారు. విద్యార్థులు భవిష్యత్తులో తమ కుటుంబనికి, సమాజానికి, దేశానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఆర్ ఫౌండేసన్ వ్యవస్థాపకులు, నవీపేట శివారెడ్డి మాట్లాడుతూ స్కాలర్‌షిప్ పొందిన మీరంతా భవిష్యత్తులో ఇతరులకు సహాయం చేసే స్తాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ శిరీష, టౌన్ 4 ఎస్ఐ పి. సాయన్న, ట్రస్టు సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు సన్మానించిన గంగపుత్రులు



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో గంగా మాత ఆలయానికి ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సరఫరా లేకపోవడం,పలు సమస్యలు ఉండడంతో సమస్యను పరిష్కరించినందుకు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భైంసా లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ను శాలువా తో సత్కరించి,కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా ఆలయ ప్రహరీ గోడకు విధులు మంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు,నాయకులు గంగారెడ్డి,పృథ్వీ పటేల్,వెంగల్ రావ్,గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పెంబి మండలంలో ఆదివాసీ భవన్ కోసం మెమోరాండం



**ప్రజాపక్షం/పెంబి :** పెంబి మండల కేంద్రంలో ఆదివాసీ భవన్ నిర్మాణం స్థలం కోసం ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం పెంబి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీ మల్లెపల్లి స్వామి కి మెమోరాండం సమర్పించడం జరిగింది.ఆదివాసీ భవన్ నిర్మాణానికి అవసరమైన స్థలం, నిధులు మరియు ఇతర ఏర్పాట్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి,త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.సర్పంచులు భీమ్రావు, లింగన్న,శంకర్,లక్ష్మ ణ్, మల్లేష్, ఎల్లయ్య,పెద్దన్న,మల్లేష్,శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

# పెంబి మండలంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ సంబరాలు

**ప్రజాపక్షం/పెండి :** పెంబి మండల కేంద్రంలో ఆదివాసీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆదివాసీ పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెంబి సర్పంచ్ మల్లేపల్లి స్వామి, మండల అధ్యక్షుడు గుడిసె రమేష్, కాంగ్రెస్ నాయకుడు స్వప్నిల్ రెడ్డి,ఆదివాసీ నాయకులు, సర్పంచ్లు,టెకం భీంరావ్, టెకం లక్సమాన్,సహాదేవ్, సిరిపెల్లి శేఖర్,శేఖర్, మధు, సూర్యబాన్, శ్రీనివాస్,ఇతర నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అదే విదంగా యాపాలగూడ లో సర్పంచ్ సిరి పెల్లి శేఖర్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది.





## ఆర్థిక సాయం!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఎన్‌టిపిసి పట్టణంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సమతా ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ పుట్టినరోజు పురస్కరించుకొని ఆదివారం స్థానిక నిరుపేద యువతికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సమతా గ్రంథాలయంలో తన జన్మ దినం వేడుకలను వినూత్నంగా చేపట్టారు. శ్రీసీతా రామ సేవా సమితి, రామగుండం స్వచ్ఛంధ సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పండ్లు కోసి పంచి పెట్టారు. మొక్కలు పంపిణి చేశారు. వివిధ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల సభ్యులు పాల్గొని నగేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నగేష్ సామాజిక సేవలను కొనియాడుతూ ఆయనను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెక్కం నిఖిల్ సాయి, గన్నా మహేష్, బి.రాంచందర్, ముడిమడుగుల మల్లన్న, గోలివాడ చంద్రకళ, దుర్గం ప్రమీల, కంది సుజాత, రమ, దురర్గం వెంకటనర్సయ్య, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, శాంతికుమార్, రాంటేంకి విశ్వనాథ్, ప్రతాప్‌లు పాల్గొన్నారు.

## ఆదివాసీలను అడవికి దూరం చేసే కుట్ర!

**ప్రజాపక్షం/గోదావరిఖని:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని కార్యాలయంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ సభను ఆదివారం నిర్వహించారు. ఆదివాసీల హక్కులను పరిరక్షించడంతోపాటు రాజ్యాంగం వారికి కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. 'జల్‌జంగల్‌జమీన్'పై ఆదివాసీల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కుట్రల కారణంగా నేడు ఆదివాసీలు అడవికి దూరం అవుతున్నారని, వారికి అండగా నిలిచేందుకు ప్రతిఒక్కరూ ముందుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, నాయకులు మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాధ, కలవల రాయమల్లు, బత్తుల రాజన్న, శనగరపు రామస్వామి, సునీత, ఉడిగమ్మలు పాల్గొన్నారు.

## పారమితలో బోనాల పండుగ సంబరాలు



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆషాడ మాస బోనాల పండుగ ఉత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.హన్మంత రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకొని పులి వేశాలు, పోతరాజుల వేషాలు ధరించి డప్పు చప్పుళ్ల కోలాహాలంతో సందడి చేస్తూ అమ్మవారికి బోనం సమర్పించిన వైనం అంబరాన్నంటింది. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా ప్రధానాపాధ్యాయులు మాట్లాడుతూ బోనాల చరిత్రలను వాటి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మన సంస్కృతిని, సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. డైరెక్టర్లు ర శ్మిత, వినోద్ రావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు, హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవాని, నిఖిత, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో బిసి హాస్టల్

### ఇంటిగ్రేటెడ్ వసతి గృహాన్ని నిర్మించాలి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** మండల కేంద్రంలో 5 దశాబ్దాల క్రితం నిర్మించిన బీసీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందని వెంటనే బాలుర హైస్కూల్ ఆవరణలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 56 మంది విద్యార్థులు వసతి గృహంలో ప్రతిక్షణం బిక్కుబిక్కుమంటూ భయందోళనతో కాలం వెళ్లదీస్తున్నారని హాస్టల్ భవనం మొత్తం స్లాబ్, గోడలు పెచ్చులూడుతున్నాయని అన్నారు. స్లాబ్ నుంచి వర్షం నీరు రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కిటికీలకు డోర్లు లేకపోవడంతో విద్యార్థుల బట్టలను అడ్డుగా పెట్టుకొని కాలం వెల్లదీస్తున్నారని వాపోయారు. ఇంత ప్రమాదకరంగా ఉన్న హాస్టల్‌ను అధికార యంత్రాంగం, స్తానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యార్థులు ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. వెంటనే యుద్ధప్రాతిపదికన మరో భవనంలోకి విద్యార్థులను తరలించాలని బడుగు,బలహీన వర్గాల విద్యార్థులే కదాఅని నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. బాలుర హైస్కూల్ పక్కనే సువిశాలమైన ఖాళీ స్థలం ఉందని అందులో వెంటనే ఇంటిగ్రెటెడ్ నూతన హాస్టల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, జక్కుల రమేశ్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, రావుల ఓదెలు, శ్రీనివాస్, మహేశ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ గోరింటాకు సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక




**ప్రజాపక్షం/రామగిరి :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఫ్యామిలీ ఉమెన్ యాక్టివిటీ చైర్మన్ లయన్ మర్రి శరణ్య ఆధ్వర్యంలో ఆషాఢమాసం సందర్భంగా గోరింటాకు పండుగ కార్యక్రమాన్ని ఆదివారం సెంటినరీ కాలనీలోనీ వారి గృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, మహిళా కుటుంబ సభ్యులు,సింగరేణి మహిళ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని గోరింటాకు పెట్టుకుని సాంప్రదాయ ఆచారాలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా లయన్ మర్రి శరణ్య మాట్లాడుతూ,ఆషాఢమాసం గోరింటాకు పండుగ మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఆధునిక జీవనశైలిలో మన సంప్రదాయాలను మరచిపోకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా మహిళలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి మధ్య ఆత్మీయత, ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు మహిళా సాధికారతను ప్రోత్సహించవచ్చని తెలిపారు. మహిళా సాధికారత కేవలం ఆర్థిక స్వావలంబనకే పరిమితం కాదని,మహిళలు తమ ప్రతిభను,ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేలా ప్రోత్సహించడం కూడా సాధికారతలో భాగమేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు కుటుంబ సభ్యులు, మహిళల కోసం ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షులు డా. శరణ్య మారుతి యాదవ్, చైర్ పర్సన్ పట్నం వసుంధర,మాచర్ల లావణ్య ,అనూష,మానస,మహిళా కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మచ్చుపేట గ్రామ సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ అభివృద్ధికి,ప్రజల మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతిలక్ష్మణ్ వినతి పత్రం సమర్పించారు.ఆదివారం గ్రామంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.డ్రైనేజీ వ్యవస్థ గ్రామంలో సరైన డ్రైనేజీ లేక రోగాలు ప్రబలుతున్నందున వెంటనే భూగర్భ డ్రైనేజీ నిర్మించాలి.అంతర్గత రహదారులు గుంతలమయంగా మారినందున కొత్త సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వాలి.పిల్లల కోసం చిల్డ్రన్స్ పార్క్, యువత కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు,ప్రయాణికులు,విద్యార్థుల సౌకర్యార్థం గ్రామంలో మోడల్ బస్ షెల్టర్ నిర్మించాలి.డిజిటల్ లైబ్రరీ: విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్, కంప్యూటర్లతో కూడిన డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేయాలి.హైమాస్ట్ లైట్లు: రాత్రి వేళల్లో దొంగతనాలు, ప్రమాదాల నివారణకు ముఖ్య కూడళ్లలో హైమాస్ట్ విద్యుత్ దీపాలు అమర్చాలి.ప్రస్తుతం అద్దె భవనంలో అరకొర వసతులతో నడుస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ స్థలంలో అన్ని ఆధునిక వసతులతో కూడిన నూతన భవనంగా నిర్మించాలి.ఈ న్యాయమైన కోరికలను పరిశీలించి, మచ్చుపేట గ్రామ సమస్యల పరిష్కారానికి తగిన నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సర్పంచ్ మంత్రిని కోరారు.

## బిజిగిరి షరీఫ్ దర్గా కమిటీ నూతన ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ కరీం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** బిజిగిర షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా కమిటీ అధ్యక్షునిగా మహమ్మద్ తౌఫిక్ హుస్సేన్‌కు గత నెల దర్గా ముజావర్లు ఎన్నుకోగా ఆదివారం పూర్తిస్థాయి దర్గా కమిటిని నియమించారు. దర్గా కమిటీ ఉపాధ్యక్షునిగా మొహమ్మద్ అబ్దుల్ కరీం కార్యదర్శిగా మొహమ్మద్ ఇమ్రాన్ హుస్సేన్, కోశాధికారిగా మహ్మద్ సర్వర్, సంయుక్త కార్యదర్శిగా మహ్మద్ నయీముద్దీన్ జాఫర్ షా, హుస్సేన్ జబ్బర్ సభ్యులుగా మహ్మద్ అల్తాఫ్ ఇమ్రాన్, షరీఫ్ బాబా, సల్మాన్, జలీల్ అలీ, షరీఫ్, తాజ్ మసూద్, సమీర్, సర్వర్ గౌస్, ఖాజా పాషా, అక్రమ్ అబ్దుల్ అశు పూర్తిస్థాయి కమిటిని నియమించినట్లు ఈ కమిటీ మూడెళ్లపాటు ఉంటుందని తెలిపారు.

## జైలుభరోకు కెవిపిఎస్ మద్దతు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సోమవారం జరిగే జైలు భరో కార్యక్రమానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మద్దతిస్తుందని జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల్లో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పి కార్మికులకు వ్యవసాయ కార్మికులకు, రైతన్నలకు తీవ్రమైన నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. 2004 లో ప్రవేశపెట్టిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వివిజి రామ్‌గా పేరు మార్పు అందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇవ్వాలని చట్టం తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు అందకుండా కుట్రలు చేస్తున్నారని అన్నారు. రైతాంగానికి కనీస మద్దతు ధర ఇవ్వకుండా రైతు వ్యతిరేక విధానాలు చేపడుతూ వారి పొట్ట కొడుతున్నారని దాంతోపాటు కార్మికుల హక్కులను కాలరాస్తూ 29 చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా విభజించి కార్పోరేట్ సంస్థలకు లాభం చేకూర్చేవిధంగా చట్టాలను తీసుకొచ్చి వారి హక్కులకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. జైల్ భరో కార్యక్రమానికి దళిత సంఘాలు, ప్రజా సంఘాలు అందరూ మద్దతు పలికి పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గన్నేరువరం:** యువత విద్యార్థులు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం గన్నేరువరం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హైజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం యువత, విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. యువత హక్కులు, ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం పోరాటాలే శరణ్యమని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాపోలు నవీన్, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, నాయకులు ముస్కు ఉపేందర్ రెడ్డి, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ అల్వాల కోటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్, బుర్ర తిరుపతి గౌడ్, దేశరాజ్ అనిల్, బుర్ర శ్రీకాంత్, ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు కొత్తపల్లి(హెచ్)లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందని లభించింది. కొత్తపల్లి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రిలీఫ్ ప్రైమ్ ఆసుపత్రి సహకారంతో చేనేత పారిశ్రామిక సహకార సంఘం భవనంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ ఎండి జనరల్ ఫిజీషియన్ శ్రీనివాస్ మాట్లాడుతూ బీపీ, షుగర్ వంటి ఆరోగ్య సమస్యలు చాలాసార్లు ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకుండానే ఉంటాయని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆహారం జీవన శైలిలో తగిన మార్పులు చేసుకోవాలని అన్నారు. చేనేత కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ రిలీఫ్ ప్రైమ్ ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహణపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని శిబిరాలు నిర్వహించి ప్రజలకు తమవంతు కృషి చేయాలని కోరారు.

## 27వ డివిజన్‌లో 'ఛత్రోన్ కీ గూంజ్'



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్‌లో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో 'రాహుల్‌గాంధీ ఛత్రోన్ గుంజ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖిలా వరంగల్ మండలం యాకూబ్‌పూర్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ బాలుర కళాశాలలో విద్యార్థులకు కార్యక్రమ ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా కొరివి పరమేష్ మాట్లాడుతూ తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఇన్‌చార్జీలు ఖాలిద్‌భాయ్, రోషిని ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. యువత సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వారి లో చైతన్యం కల్పించడమే 'ఛత్రోన్ కీ గుంజ్' కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమ ంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు మహమ్మద్ అయూబ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవచైతన్య యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం / వేలేరు :** నవచైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం వేలేరు మండలకేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలో కులపెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడిగా సోంపెల్లి ప్రేమ్‌కుమార్,ఉపఅధ్యక్షుడిగా మోతె శిప్రసాద్,ప్రధానకార్యదర్శిగా కొయ్యడ నవీన్,సహాయ కార్యదర్శిగా గొర్రె నవీన్,కోశాధికారిగా గూడూరి పరమేష్,సలహాదారులుగా గూ డూరి శ్రీనివాస్,మేక రాజు,మోతె రవి తదితరుల ఎన్నికయ్యారు ఈసంధర్భంగా అధ్యక్షు డు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ నవ చైత న్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎ న్నుకున్నందుకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ నవచైతన్యయూత్ అసోసి యేషన్ నిబంధనలను పాటిస్తూ రాజకీ యాలకు అతీతంగా ఉంటూ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటానని తెలిపారు కార్యక్రమంలో కులసంఘం పెద్దలుపాల్గొన్నారు.

## అర్ధరాత్రి కరెంట్ కోతలు తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు

**ప్రజాపక్షం/గన్నేరువరం :** మండల కేంద్రమైన గన్నేరువరం గ్రామంలో అర్ధరాత్రి వేళల్లో వరుసగా విధించే కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఏలాంటి ముందస్తు సమాచారం లేకుండా రాత్రి పూట విద్యుత్ నిలిపివేయడంతో తీవ్ర ఉక్కపోత, దోమల కాటుతో చిన్న పిల్లలు, వృద్ధులు రాత్రంతా జాగారం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిద్ర పోయే సమయంలోనే గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అధికారులు స్పందించి రాత్రి వేళల్లో అప్రకటిత విద్యుత్ కోతలను తక్షణమే నిలిపివేసి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కామ్రేడ్ పుచ్చకాయల చంద్రారెడ్డి పేదల పెన్నిధి

### సిపి(ఐ)ఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్ వీరయ్య

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కామ్రేడ్ పుచ్చకాయల చంద్రారెడ్డి పేదల పెన్నిధి అని ఆయన సంస్మరణ సభలో కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు.ఆదివారం దీన్ దయాల్ నగర్ లోని, ఉపాధ్యాయ భవన్ లో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ పుచ్చకాయల చద్రారెడ్డి సంస్మరణ సభ సిపియం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గాదె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.నాగయ్య, రాష్ట్ర నాయకులు జి.రాములు, సారంపల్లి వాసు దేవ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదట పుచ్చకాయల చంద్ర రెడ్డి చిత్రపటానికి పూల మాల అలంకరించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు స.వీరయ్య మాట్లాడుతూ పిసిఆర్ 92 సంవత్సరాలు నిండు జీవితం గడిపి ఎర్రజెండా కోసం సుదీర్ఘ కాలం పని చేసి ఆయన జీవితాన్ని పార్టీ కోసం దారపోశారని, అనేక ఒడిదుడుకులు, చిక్కుముడులు ఎదురు దెబ్బలు తిన్నారని, చాలా నింపాదిగా స్థిమితంగా పార్టీని నిలబెట్టాడానికి పని చేశారు. చంద్రారెడ్డి క్రమశిక్షణకు మారుపేరని,ఏనాడూ శత్రువుకు తలవంచలేదని సంస్మరణ సభలో గుర్తు చేశారు.వీరయ్య మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్నాయన్నారు. దానిని బిఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ అదే పని చేస్తుందని, కుర్చీల కోసం తప్ప ప్రజల సమస్యలు పట్టడం లేదని ఆయన అన్నారు. తెలంగాణలో 30 లక్షల మందికి సొంత ఇల్లు లేదు, భూమి ఎవరి సొంతం కాదు ప్రతి ప్రాణికి భూమ్మీద జీవించే హక్కు ఉంది భూమి ఏ ఒక్కరి అధీనంలో ఉండకూడదని అన్నారు. ఢిల్లీ హైకోర్టు పేదలకు ఇల్లులు ఇవ్వాలని చెప్పింది మరి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణలో పి యం ఆవాస్ యోజన సొంత ఇల్లు ఒక్కటీ కూడా రాలేదని ఆయన దుయ్యబట్టారు.రాష్ట్ర నాయకులు



రాములు, నాగయ్య, వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మోదీ 12 సంవత్సరాల క్రితమే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అన్నారని ఆ హామీ ని తుంగ లో తొక్కారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు హామీలను అమలు చేయాలని,సక్రమంగా పరిపాలన చేయాలన్నారు. మనమందరం చంద్రారెడ్డి ఆశయం కోసం పనిచేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చుక్కయ్య , బొట్ల చక్రపాణి,రాగుల రమేష్, టి. ఉప్పలయ్య, గొడుగు వెంకట్, వంకుడోతూ వీరన్న, డ్. తిరుపతి, మంద సంపత్, మెట్టు రవి, వేలు రజిత, జీ. రాములు, గాదె రమేష్, ఓరుగంటి సాంబయ్యలతో పాటు వందలాది పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీన జిల్లా స్థాయి రైతు మేళా–2026



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కాళోజీ కళాక్షేత్రంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జిల్లా స్థాయి రైతు మేళా–2026ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు పద్ధతులు, ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించేందుకు రైతు మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు, సాగులో ఎదురవుతున్న సవాళ్లపై నిపుణులతో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రైతు మేళాలో మట్టి పరీక్షలు, సాయిల్ ప్రొఫైలింగ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని వివిధ కార్యక్రమాలు, ఎరువులు–విత్తనాల వినియోగం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన అధికారులు, శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొని రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తారని చెప్పారు.ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై రైతులకు సమగ్ర సమాచారం అందించడంతో పాటు, ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో వినియోగించుకునేలా ప్రోత్సహించడమే రైతు మేళా ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో రైతు మేళాకు హాజరై, వ్యవసాయ నిపుణులు మరియు అధికారుల సూచనలు, సలహాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర కోరారు.

## గోల్డెన్ ఓక్ స్కూల్‌లో బోనాల సంబరాలు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బోనాల పండుగను కాపువాడలోని గోల్డెన్ ఓక్ స్కూల్ లో చైర్మన్ గంట రవికుమార్, ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బోనమును తలపై మోసుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తీ శ్రద్ధలతో బోనం సమర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ గంట రవికుమార్ మన సంస్కృతి సంప్రదాయాలు మన గుర్తింపు, వాటిని భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ విద్యార్థులకు తమ మూలాలను తెలుసుకొని తెలంగాణ వారసత్వాన్ని గౌరవించాలని సూచించారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ బోనాల వేడుక పాఠశాలలో భక్తి, సాంస్కృతి, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణ పండుగల విశిష్టతను తెలుసుకోవడంతోపాటు తమ సంస్కృతిపై మరింత గౌరవాన్ని పెంపొందించుకున్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కాపాడుకోవాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ అన్నారు. రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్‌రావు ఆదేశాల మేరకు 27వ డివిజన్ పరిధిలోని యాకూబ్‌పుర దయానంద్ కాలనీ, అబ్బనీకుంట ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎస్‌ఐఆర్(ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ) కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైందని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూరించారు. ఓటు హక్కు కోల్పోకుండా ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా పూర్తి చేసి అందజేయాలని కోరారు. కొత్తగా ఓటు హక్కు పొందేవారు నమోదు చేసుకోవడంతో పాటు పేర్లు, చిరునామాల్లో మార్పులు, ఇతర తప్పులను సవరించుకునే అవకాశం ఉందన్నారు. తొందరపాటుతో ఓటును మరో ప్రాంతానికి మార్చుకున్న వారు గతంలో ఉన్న ప్రాంతంలోనే ఓటును పునరుద్ధరించుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు అవకాశం ఉందని తెలి



పారు. ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాంగ్రెస్ బూత్ ఏజెంట్లు, నాయకులు కార్యక్రమంలో పాల్గొని బిఎల్ఓలకు సహకరించాలని, ప్రతి ఓటరు నుండి ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాకూబ్‌పుర మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ యూసుఫ్ అలీ, 27వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, కాంగ్రెస్ నాయకులు జంగం ప్రభాకర్, దౌడు నాగరాజు, మహమ్మద్ యాకూబ్ పాషా, మహమ్మద్ షమీం, షేక్ షకీల్, ఇమ్రాన్, మైనార్టీ మహిళా నాయకురాలు మహమ్మద్ నయిమ్, ఆసియా, బూత్ లెవెల్ అధికారి కందకట్ల బిక్షపతి, రెవెన్యూ అధికారులు, బిఎల్‌ఏలు, తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు విజేతకు ఎమ్మెల్యే నాయిని అభినందనలు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇంటర్నేషనల్ టైక్వాండో అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు మెగా అచీవ్‌మెంట్ కార్యక్రమంలో వరంగల్‌కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్ ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాడు.దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనగా, అందులో 1,212 మంది క్రీడాకారులు క్వాలిఫై అయ్యారు. పోటీలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు 40 నిమిషాల పాటు నిరంతరంగా కిక్స్, పంచెస్ చేస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు.వరంగల్‌లోని కొత్తవాడకు చెందిన గోల్డెన్ కిడ్స్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న మహ్మద్ ఇర్ఫాన్ ఈ పోటీలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం విశేషం.గిన్నిస్ విజేత మహ్మద్ ఇర్ఫాన్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాజీపేట పీఠాధిపతి, హజ్ కమిటీ చైర్మన్ కుసురుపాష, మాజీ కార్పొరేటర్ అబూబకర్ తదితరులు అభినందించారు. ఇర్ఫాన్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## జిల్లాస్థాయి రైతు మేళా

**ప్రజాపక్షం /నడికూడ :** హనుమకొండ జిల్లా లోని కాళోజీ కళాక్షేత్రంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జిల్లా స్థాయి రైతు మేళా–2026 కి నడికూడ మండలంలోని రైతులు ప్రజాప్రతినిధులు తరలిరావాలని మండల వ్యవసాయ అధికారి జై సింగ్ తెలిపారు.వారు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,నూతన సాగు పద్ధతులు,ప్రభుత్వ వ్యవసాయ పథకాలు,అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించేందుకు రైతు మేళాను నిర్వహించడం జరుగుతుందని రైతు మేళాలో మట్టి పరీక్షలు, సాయిల్ ప్రొఫైలింగ్,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని వివిధ కార్యక్రమాలు,ఎరువులు–విత్తనాల వినియోగం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు,పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని మండలంలోని రైతులు,ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో రైతు మేళాకు హాజరై,వ్యవసాయ నిపుణులు,అధికారుల సూచనలు,సలహాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.